# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**
**తేది : 19 ఏప్రిల్, 2020.**

**శ్రీ బలినేని శ్రీనివాసరెడ్డి గారికి,**
అటవీశాఖా మంత్రివర్యులు,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు అటవీశాఖా మంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : గిరిజనులపై దౌర్జన్యం – చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్న తూర్పుగోదావరి జిల్లా కూనవరం రేంజి ఫారెస్ట్ అధికారిణిని విధుల నుండి తొలగించి చర్యలు తీసుకోవాలి కోరుతూ...**

**ఆర్యా !**

తూర్పుగోదావరి జిల్లా కూనవరం ఫారెస్ట్ రేంజ్ అధికారిణి లాక్ డౌన్ కొనసాగుతున్న ప్రస్తుత సమయంలో చింతూరు, కూనవరం మండలాల్లో అమాయక ఆదివాసీలపై దాడులు చేస్తున్నారు. అటవీ అధికారిణి స్వయంగా ఆదివాసీలను తిడుతూ వారిని కొడుతున్న సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఏప్రిల్ 13న చింతూరు మండలం తుమ్మల పంచాయతీ పరిధిలో కొత్త కొతూరు గ్రామంలో 28 ఏళ్ళుగా నివాసముంటున్న వలస ఆదివాసీలపై దాడి చేసి మట్టితో నిర్మాణం చేసుకుంటున్న 3 ఇళ్లను ధ్వంసం చేశారు. ఆదివాసీ మహిళలను ఫారెస్ట్ రేంజ్ అధికారిణి మరియు ఆమె సిబ్బంది తిడుతూ వారిని తీవ్రంగా కొట్టారు. అదే సందర్భంలో పక్క గ్రామాల్లో ఆదివాసీలకు కరోనా నేపథ్యంలో సహాయ కార్యక్రమాలుచేసి వస్తున్న సిపిఎం నాయకులపై ఫారెస్ట్ అధికారిణి తప్పుడు కేసులు పెట్టారు. బాధిత కొతూరు గ్రామ ఆదివాసీలు చేసిన ఫిర్యాదు మేరకు చింతూరు పోలీసులు విచారణ చేసి ఫారెస్ట్ రేంజ్ అధికారిణి పైన, ఆమె సిబ్బంది పైన కేసు నమోదు చేశారు. అయితే ఈ ఘటన జరిగి 4 రోజులు కాకుండానే ఏప్రిల్ 18న కూనవరం మండలం పెద్ద ఆర్కూర్ వద్ద తమ సంప్రదాయ వస్త్ర ధారణతో రోడ్ పక్కగా నడుచుకుని వెళుతున్న కొండరెడ్లపై కూనవరం ఫారెస్ట్ రేంజ్ అధికారిణి దాడిచేసి విల్లంబులు లాక్కొని ఒక కొండరెడ్డిని కొట్టారు. వారందరిని రాత్రి వరకు తిండి లేకుండా నిర్బంధించారు. కొండరెడ్లు అడవినే ఆధారం చేసుకుని జీవనం కొనసాగిస్తారని, చేపలు పట్టడం, తేనే తీయడం, బుట్టలు, చాటలు తయారు చేసుకుని బ్రతుకుతున్న వారిపై అటవీ అధికారిణి దౌర్జన్యం చేస్తూ ఆదివాసీలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఇటువంటి సంఘటనలు మునుపు ఎప్పుడు జరగలేదు. ఫారెస్ట్ రేంజ్ అధికారిణి ఆదివాసీలను శత్రువులుగా చూస్తూ వారిపై భౌతిక దాడులకు పాల్పడుతున్నారు. మరోవైపు బాధితులపై అట్రాసిటీ కేసులు పెడతామని బెదిరింపులకు దిగుతున్నారు. ఒక పక్క లాక్ డౌన్ కారణంగా అనేక కష్టాలు పడుతున్న ఆదివాసీలపట్ల కక్షపూరితంగా వ్యవరిస్తున్న కూనవరం ఫారెస్ట్ రేంజ్ అధికారిణిని తక్షణం విధులనుండి తప్పించాలని, ఆ అధికారిణిపై నమోదైన పోలీసు కేసు ఆధారంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి

**కాపీటు :**

**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్.**

**ముఖ్య కార్యదర్శి, అటవీశాఖా, ఆంధ్రప్రదేశ్.**